సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 25 । ఫిబ్రవరి । 2024



క్రానిక్ అల్సర్ల చికిత్సకు ప్రత్యేక ఓపీ


కాకినాడ క్రైం: క్రానిక్ అల్సర్ల చికిత్సకు జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓపీ విభాగాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీ ఆర్ విఠల్ శనివారం ప్రారంభించారు.

వెండి చీర సమర్పణ



మామిడికుదురు: ఈదరాడ గ్రామ దేవత పాళ్లమ్మ తల్లికి యెరుబండి నాగేశ్వరరావు, సంతోషిమహాలక్ష్మి దంపతులు శనివారం రూ.1.42 లక్షల వెండి చీర సమర్పించారు.

డెల్టాలకు 8,970 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శనివారం 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,650, మధ్య డెల్టాకు 1,720, పశ్చిమ డెల్టాకు 4,600 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.85 అడుగులుగా నమోదైంది.

న్యూస్‌రీల్

లైఫ్ సర్టిఫికెట్‌కు 29 వరకూ గడువు

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): రిటైరైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న వారి జీవిత భాగస్వాములు ఈ నెల 29 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని జిల్లా ఖజానా అధికారి ఎన్.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం ఆయా ట్రెజరీ కార్యాలయాల్లో ప్రత్యేకంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే, జీవన్ ప్రమాణ్ పోర్టల్, ఈ–సేవ కేంద్రాల్లో కూడా ఆధార్ కార్డు వివరాలతో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని తెలిపారు.

వాడపల్లి క్షేత్రానికి రూ.33.88 లక్షల ఆదాయం

ఆత్రేయపురం: వాడపల్లిలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం రూ.33.88 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ బి.కిశోర్‌కుమార్ తెలిపారు. ప్రత్యేక దర్శనం, అన్నప్రసాదాల విరాళం, వివిధ సేవలు, లడ్డూ ప్రసాదం విక్రయాలు, విరాళాలు, ఆన్‌లైన్ ద్వారా పైమొత్తం సమకూరిందన్నారు.

అగ్నికి ఆజ్యం



ఆదిరెడ్డి వాసు



బత్తుల బలరామకృష్ణ



నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

- **టీడీపీ, జనసేన తొలి జాబితాపై గరంగరం**
- **అనపర్తి, రాజమహేంద్రవరం సిటీలో టీడీపీ**
- **రాజానగరం బరిలోకి జనసేన**
- **టీడీపీ నేత బొడ్డుకు భంగపాటు**
- రాజమహేంద్రవరం రూరల్‌పై స్పష్టత కరవు
- దుర్గేష్, గోరంట్లకు తప్పని రగడ

సాక్షి, రాజమహేంద్రవరం: పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాలపై టీడీపీ, జనసేన అధినేతలు ఎట్టకేలకు వెల్లడించిన తొలి జాబితా.. ఇప్పటికే విభేదాల అగ్గితో రగిలిపోతున్న టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఈ పరిణామం మరింత ఆజ్యం పోసేలా ఉంది. టికెట్ దక్కిన వారు సంతోషం వ్యక్తం చేస్తుండగా.. దక్కని ఆశావహులు మాత్రం తమ పరిస్థితేమిటని ఆందోళన చెందుతున్నారు.

'తూర్పు'న ముగ్గురికి గ్రీన్ సిగ్నల్

జిల్లాలో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థులుగా రాజమహేంద్రవరం సిటీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త వాసు(టీడీపీ)కు లైన్ క్లియరైంది. అనపర్తి నుంచి టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం నుంచి జనసేన నేత బత్తుల బలరామకృష్ణ పేర్లు ఖరారు చేశారు.

బొడ్డుకు తప్పని భంగపాటు

రాజానగరం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన నేత బత్తుల పేరును ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇది టీడీపీ నేత బొడ్డు వెంకట రమణ చౌదరికి మింగుడు పడని అంశంగా మారింది. కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. ఇది ఎంతగా అంటే.. చంద్రబాబుపై ధిక్కార స్వరం వినిపించే స్థాయికి చేరింది. చంద్రబాబు నుంచి సరైన స్పష్టత, భరోసా లేకపోవడంతో బొడ్డు కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గంలో సైతం పెద్దగా దర్శనం ఇవ్వడం లేదు. ఆయన వర్గమంతా బత్తులకు వ్యతిరేకంగా పని చేస్తోంది. ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ విమర్శించుకునే స్థాయికి ఈ అసంతృప్తులు చేరాయి. తాజాగా బత్తుల పేరును ప్రకటించడంతో లోలోపల మధనపడుతున్నా.. చేసేది లేక పార్టీ నిర్ణయం మేరకు బత్తులను కలిసి బొడ్డు వెంకట రమణ చౌదరి అభినందనలు తెలిపారు. ఫార్మాలిటీ ప్రకారం కలసినా.. ఎన్నికల్లో సహకరిస్తారా అనే కొత్త టెన్షన్ బత్తుల వర్గంలో నెలకొంది.

తేలని రూరల్ పంచాయితీ

రాజమహేంద్రవరం రూరల్ సీటుపై నెలకొన్న పీటముడి వీడటం లేదు. కొద్ది నెలలుగా రూరల్ స్థానం తనదంటే తనదంటూ జనసేన నేత కందుల దుర్గేష్, టీడీపీ సీనియర్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాటల యుద్ధానికి దిగారు. ఇది ఇద్దరు నేతల మధ్య వచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరింది. పవన్ జిల్లా పర్యటనలోనైనా దీనిపై స్పష్టత వస్తుందని అనుకుంటే ఆయన ఎటూ తేల్చకుండానే ముఖం చాటేశారు. తాజాగా విడుదలైన తొలి జాబితాలో సైతం రూరల్ ప్రస్తావన లేకపోవడం ఈ ఇద్దరు నేతల మధ్య వైషమ్యాలకు మరింతగా దారి తీస్తోంది. ఇదిలా ఉండగా ఎప్పటిలానే బుచ్చయ్య చౌదరి రూరల్ ఎమ్మెల్యేగా తానే ఎన్నికల బరిలోకి దిగుతానని, ఇందులో ఎలాంటి సందేహమూ లేదని అంటున్నారు. రెండు మూడు రోజుల్లో టీడీపీ అధినేత చంద్రబాబే తన పేరు ప్రకటిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం జనసేన నేత దుర్గేష్ వర్గంలో కలకలం రేపుతోంది. తనకు స్వయంగా అధినేత పవన్ హామీ ఇచ్చారని ప్రకటించుకున్న దుర్గేష్‌లో.. ప్రస్తుత పరిస్థితులు తన చేయి దాటే విధంగా ఉన్నాయన్న ఆందోళన మొదలైంది. తొలి జాబితాలో తన పేరు ప్రకటించకపోవడం, సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పు దాదాపు ఉండదన్న చంద్రబాబు ప్రకటనతో దుర్గేష్, జనసేన క్యాడర్‌లో అంతర్మథనం మొదలైంది. జనసేనకు వచ్చే సీటు కూడా గోవిందేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇదే జరిగితే బుచ్చయ్య ఓటమికి దుర్గేష్ తన వంతు ప్రయత్నం చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఆదిరెడ్డి వాసుకు లైన్ క్లియర్

రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసుకు ఎట్టకేలకు లైన్ క్లియరైంది. గోరంట్లకు రూరల్ సీటు దక్కని పరిస్థితుల్లో సిటీ ఆశించే అవకాశం ఉందని, ఇది తన సీటుకు ఎక్కడ ఎసరు తెస్తుందోనని వాసు ఆందోళన చెందేవారు. ప్రస్తుత ప్రకటనతో ఆయన ఊపిరి పీల్చుకున్నారు. చంద్రబాబు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న సమయంలో బాబు కుటుంబం ఇక్కడే తిష్ట వేసింది. ఆ సమయంలో లోకేష్‌కు వాసు దగ్గరయ్యారు. అన్నీ దగ్గరుండి తానే చూసుకుని ఆయన దృష్టిలో పడ్డారు. ఇది వాసుకు ఉపయోగపడిందని విశ్లేషకులు అంటున్నారు. వాసు తండ్రి అప్పారావుకు తన కుమారుడిని ఎమ్మెల్యేని చేయాలనే కోరిక కొన్నేళ్లుగా ఉంది. ఇందులో భాగంగానే వాసు సతీమణి, ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని రాజకీయాలకు దూరం పెట్టారు. ఎమ్మెల్యేగా కొనసాగిన నాలుగేళ్లలో ఆమె నియోజకవర్గంలో పెద్దగా పర్యటించిన దాఖలాలు లేవు. అన్నీ వాసు చూసుకునేవారు. ఇటీవల టీడీపీ నిర్వహించిన సర్వే సైతం భవానీకి అనుకూలంగా, వాసుకు వ్యతిరేకంగా వచ్చింది. అప్పట్లో టీడీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడినా.. లోకేష్ ప్రమేయంతో ఆయనకు టికెట్ ఇచ్చినట్లు సమాచారం.

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలుకు దక్కని చోటు

తొలి జాబితాలో కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాలకు చోటు దక్కలేదు. రెండో జాబితాలో ఈ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ పరిణామం టికెట్ ఆశిస్తున్న ఆశావహుల్లో గందరగోళాన్ని నింపుతోంది. ఎవరికి టికెట్ దక్కుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. ఈ మూడు నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య వర్గ విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. ఒక్కోచోట మూడు వర్గాలుగా విడిపోయి మరీ నేతలు గొడవలకు దిగుతున్నారు. ఇటువంటి తరుణంలో ఒకరి పేరు ప్రకటిస్తే మరొకరు ఆందోళనకు దిగే సూచనలున్నట్లు గ్రహించిన బాబు తొలి జాబితాలో వీటిని పక్కన పెట్టినట్లు సమాచారం.

ఓటమి భయంతోనే విపక్షాల పొత్తులు



సీతానగరం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్



బైక్ ర్యాలీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్ తదితరులు

- జగన్ మరోసారి సీఎం కావడం ఖాయం
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని నాని

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు.. ఓటమి భయంతోనే పొత్తులు పెట్టుకుంటున్నాయని మాజీ మంత్రి, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్టీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్‌తో కలసి పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని బొబ్బిల్లంక నుంచి సీతానగరం వరకూ శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రఘుదేవపురంలో రూ.8 కోట్లతో నిర్మించనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు నేతలు శంకుస్థాపన చేశారు. సీతానగరం ప్రభుత్వ హైస్కూల్‌లో రూ.2.45 కోట్లతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించారు.

చంద్రబాబు ఓటమి ఖాయం

అనంతరం జరిగిన సభలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఓటమి భయంతోనే పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని, అయినప్పటికీ ఆయన ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఓడిపోయిన తర్వాత పవన్‌తో పొత్తు వల్లనే ఓడిపోయానని చెప్పడానికి చంద్రబాబు ఏ మాత్రం వెనకాడరని ఎద్దేవా చేశారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు పాలన చూశారని, ఈ ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన చూశారని, రెండింటినీ బేరీజు వేసుకుని మళ్లీ జగన్‌ను గెలిపించడం రాష్ట్ర ప్రజల బాధ్యత అని అన్నారు. టీడీపీకి ఇవి ఆఖరి ఎన్నికలని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజధాని కడతానని చెప్పి, తాత్కాలికంగా ఒక సచివాలయం కడితే, ప్రతి 2 వేల జనాభాకు ఒక సచివాలయం కట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. రాజానగరం నియోజకవర్గాన్ని రూ.1,100 కోట్లతో అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. జక్కంపూడి కుటుంబంపై ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్న ప్రేమ, నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రకృతి అందాలు అద్భుతంగా ఉన్నాయని, క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

దివాన్ చెరువులో మల్టీ స్పోర్ట్స్ స్టేడియం

సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, దివాన్ చెరువులో మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియానికి శంకుస్థాపన చేయబోతున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో వ్యాయామ కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామని, ఇప్పటికే చాలాచోట్ల ప్రారంభించామని తెలిపారు. జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో జక్కంపూడి రామ్మోహన్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యాన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ వాలీబాల్ కోర్టులు నెలకొల్పుతామని చెప్పారు. సభలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి కూడా ప్రసంగించారు.

రూ.400 కోట్లతో పాఠశాలల అభివృద్ధి



పాఠశాలను పరిశీలిస్తున్న నాగార్జున యాదవ్ తదితరులు

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): జిల్లావ్యాప్తంగా 1,084 పాఠశాలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.400 కోట్లతో అభివృద్ధి చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ, మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) యనమల నాగార్జున యాదవ్ తెలిపారు. మన బడి నాడు – నేడు కార్యక్రమం ద్వారా లాలాచెరువు మున్సిపల్, నరేంద్రపురం, శాటిలైట్ సిటీ, పంగిడి, నిడదవోలు (బాలికలు) జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వచ్చిన మార్పులను ఏపీఈడబ్ల్యూఐడీసీ బృందంతో కలసి ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ బడుల్లో ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీఎం జగన్ ఆలోచించారని అన్నారు. రాష్ట్రంలో రూ.17 వేల కోట్లు పైగా వెచ్చించి ప్రభుత్వ బడులను సీఎం జగన్ అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా డిజిటల్ విద్యను అందిస్తున్నారని, దీనిని విద్యార్థులు తప్పనిసరిగా ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

Collector's office, East Godavari

Ref.Coord.1/e-469075/2023, dt.24.02.2024

SHORT TENDER NOTICE

Sealed tenders are invited from the interested agencies for Supply of below listed Stationery kits wise to 1569 polling stations in the District (along with 10 % reserve) in view of the upcoming General Elections -2024.

S. No	Items	Quantity For PS as per the RO Hand Book - 2023	Total material to be supplied
1	Forms: Booklet-06-Blue Colour Booklet	6 No.s	10355
	i. List Of Contesting Candidates Form - 7A	1 No. Booklet	1x1726=1726
	ii. Photo Copy of Signature of Candidates/Agents	1 No. Booklet	1x1726=1726
2	Distinguishing Mark Rubber Stamp	1 No.	1x1726=1726
3	Mock Poll Slip Stamp	1 No.	1x1726=1726
4	Instructions of Electronic Voting Machine & VVPAT	1 No.	1x1726=1726
5	Poster on How to Cast Vote on EVM & VVPAT	1 No.	1x1726=1726
6	Brochure For Presiding Officer on Use of EVM & VVPAT	1 No.	1x1726=1726
7	Trouble Shooting on Use of EVM & VVPAT (Annexure - 22)	1 No.	1x1726=1726
8	Mock Poll Leaflet	1 No.	1x1726=1726
9	Commission Order of identification of electors through alternative documents	1 No.	1x1726=1726
10	Phone Book/Contact Book for Polling Parties	1 No.	1x1726=1726
11.	Plastic Box and Containing Items		1x1726=1726
	a) Stamp Pad (Purple)	1 No.	1x1726=1726
	b) Match box	1 No.	1x1726=1726
	c) Ordinary pencil	2 No.	2x1726=3452
	d) Ball Pen (Blue-15 (3 for 5 Members Polling Staff), Black Pens - 5, Red Pens - 5 and Silver White Pens - 5)	15+5+5+5 No	15x1726=25890 5x1726=8630 5x1726=8630 5x1726=8630
	e) Blank Paper	8 Sheets	8x1726=13808
	f) Small Stapler & Pins	1 No	1x1726=1726
	g) Sealing wax	6 Sticks	6x1726=10356
	h) Gum paste	1 No	1x1726=1726
	i) Folding Blade	1 No	1x1726=1726
	j) Candle sticks	4 Nos	4x1726=7228
	k) Thin Twine thread	20 Meters	20Mx1726 = 34, 520 Mtr (each piece 20 Meters)
	l) Metal rule	1 No	1x1726=1726
	m) Carbon paper	3 Nos	3x1726=5178
	n) Cloth or rag for removing oil etc	Small Quantity	1726 Pieces
	o) Packing paper sheets	3 Nos	3x1726=5178
	p) Cup / empty tin / plastic box for holding inedible ink bottle	1 No	1x1726=1726
	q) Drawing pins	24 Pieces	24x1726=41,424
	r) Rubber bands	20 Nos	20x1726=34,520
	s) Transparent Adhesive tape	1 No	1x1726=1726
	t) Sign Boards		
	i. Presiding Officer	1 No	1x1726=1726
	ii. Polling Officer-1	1 No	1x1726=1726
	iii. Polling Officer-2	1 No	1x1726=1726
	iv. Polling Officer-3	1 No	1x1726=1726
	V. Polling Officer-4		
	vi. Polling Officer-5		
	vii. Entry	1 No	1x1726=1726
	viii. Exit	1 No	1x1726=1726
	ix. Male	1 No	1x1726=1726
	X. Female	1 No	1x1726=1726
	xi. Polling Agent	1 No	1x1726=1726
	xii. You are under WEBCASTING/CCTV Surveillance	4 Nos	4x1726=6904
	xiii. Miscellaneous notice specifying area etc as required by under rule 31(1)(a) of the conduct of Election Rules 1961	1 No	1x1726=1726
12	Polling Material Carrying Bag	1 No	1x1726=1726
13	Sharpener	1 No	1x1726=1726
14	Eraser	1 No	1x1726=1726
15	Brown Cloth Cover	3 No	3x1726=5178
16	A4 Size Sticker Paper	9 No	9x1726=15,534
17	A2 Size Sticker Paper	2 No	2x1726=3452
18	A3 Size Sticker Paper	2 No	2x1726=3452
19	Card Boards	13 No	13x1726=22438
20	Dual Tape	1 No	1x1726=1726
21	White Board Markers (Blue, black, red)	3 No.	3x1726=5178

The interested agencies are informed to collect Tender forms from Administrative section, Collector's office, East Godavari, Rajamahendravaram from 11.00 A.M to 4.00 P.M on all working days between 25.02.2024 to 03.03.2024.

The sealed tenders should be dropped in Tender Box on or before 04:00 P.M on 03.03.2024 at Administrative section, Collector's office, East Godavari District, Rajamahendravaram.

The agencies are hereby informed to clearly mention in the tender itself which company material they are going to supply and the cost of material per piece.

The tenders will be opened at 09:30 A.M on 04.03.2024 at Collector's office, East Godavari District & negotiations will be conducted on the same day. Hence the agencies who are filing tenders are informed to attend the Collectorate, East Godavari District along with the sample kit of all the material stated in the above table on 04.03.2024 at 09:30 AM.

Chairman,

Date:24.02.2024 District Purchasing Committee & Joint Collector,

Place: Rajamahendravaram. East Godavari District, Rajamahendravaram.

సీఎమ్ఆర్‌లో సరికొత్త బంగారు ఆభరణాలు

రాజమహేంద్రవరంలో జ్యూయలరీ షోరూమ్ ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ: అందరూ మెచ్చే ఆధునిక డిజైన్ల బంగారు ఆభరణాల మేళవింపుగా సీఎమ్ఆర్ జ్యూయలర్స్ మొదటి స్థానంలో నిలుస్తుందని ఏపీఐఐసీ మాజీ చైర్మన్, ప్రముఖ బిల్డర్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం రాజమహేంద్రవరం కోటగుమ్మం కందకం రోడ్‌లో ఏర్పాటు చేసిన సీఎమ్ఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించి మొదటి కొనుగోలు చేశారు. సీఎమ్ఆర్ గ్రూప్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అతి పెద్దదైన బంగారు ఆభరణాల ఎక్స్‌క్యూజివ్ షోరూమ్ ఇక్కడ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ షోరూమ్‌లో నేటితరానికి అనుగుణంగా నూతన డిజైన్లు, సరికొత్త కలెక్షన్లతో జ్యూయలరీ అందుబాటులో ఉందన్నారు. షోరూం ప్రారంభోత్సవ ఆఫర్‌గా గ్రాము బంగారం కొనుగోలుపై రూ.250 వరకూ క్యాష్ బ్యాక్ ఇస్తున్నట్లు ప్రకటించారు. కంటిపూడి స్టీల్స్ మేనేజింగ్ పార్టనర్ కంటిపూడి సర్వారాయుడు పాల్గొని షోరూమ్ మొదటి అంతస్తును, క్లాస్-1 కాంట్రాక్టర్ ఆర్.సుబ్బరాజు రెండో అంతస్తును, కాంట్రాక్టర్ బిల్డర్ డీబీవీ రాజు డిజైన్ రూమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, మాజీ ఎమ్మెల్యే చందన రమేష్, రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ చైర్మన్ చందన నాగేశ్వర్, వ్యాపారవేత్తలు చెరుకూరి వీర్రాజు, అక్కిన ముని కోటేశ్వరరావు, చెరుకూరి కృష్ణాజీ, ఆదర్శ హాస్పిటల్ డాక్టర్ టి.పద్మజ పాల్గొన్నారు.



షోరూం ప్రారంభోత్సవంలో శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం తదితరులు

ఫోన్ మాట్లాడవద్దని అన్నందుకు..

తాళ్లపూడి: ఫోన్ మాట్లాడుతుందని కుటుంబ సభ్యులు మందలించడంతో ఓ విద్యార్థిని ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన మండలంలోని మలకపల్లిలో చోటుచేసుకుంది. దీనిపై ఎస్సై శ్యామ్‌సుందర్ కథనం ప్రకారం .. మలకపల్లికి చెందిన ఇమ్మన్ని దేవీమానిక పదో తరగతి చదువుతోంది. ఎక్కువగా ఫోన్ మాట్లాడుతుండటంతో ఆమెను కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో కోపగించి 17న ఇంటి నుంచి వెళ్లిపోయిందని, నేటికీ ఆచూకీ తెలియరాలేదని ఆమె తల్లి ఎల్లారీశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 91003 49279

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2), 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1. **ఋణగ్రహీత: మెస్సర్స్ శశివర్ధిని ఇండస్ట్రీస్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.5-280, మార్కెట్ కమిటీ ప్రక్కన, గోదావరి ఎడిబుల్ ఆయిల్స్ లిమిటెడ్ ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, తుంగపాడు రోడ్డు, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ తులా మహేష్,** తండ్రి : శ్రీ తులా శేషారావు, డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **పార్ట్నర్స్ & హామీదారులు: 1. శ్రీ పూళ్ళ వీర వెంకట సత్యనారాయణ మూర్తి,** తండ్రి : శ్రీ పి. సూర్యనారాయణ, డి.నెం.4-3/2, రాంబాల వారి వీధి, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. **2. శ్రీ పూళ్ళ వెంకట సుబ్బారావు,** తండ్రి: పి. సూర్య నారాయణ, డి.నెం.4-3/2, రాంబాల వారి వీధి, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. **3. శ్రీ పూళ్ళ జగన్నాథరావు,** తండ్రి : పి. సూర్య నారాయణ, డి.నెం.4-3/2, రాంబాల వారి వీధి, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. **4. శ్రీ పూళ్ళ శ్రీ వెంకట సుబ్బారావు,** తండ్రి : శ్రీ పి. వీర వెంకట సత్యనారాయణ మూర్తి, చంద్రగిరి కాలనీ, పాత సఫిల్ గూడ, నేరేడ్‌మెట్, హైదరాబాద్, తెలంగాణ - 500056. **5. శ్రీ తులా శేషారావు,** తండ్రి : లేటు టి. రామన్న, డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **6. శ్రీమతి తులా ముత్యాల లక్ష్మి,** భర్త: శ్రీ టి. శేషారావు, డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **7.శ్రీమతి తులా షస్మిత రామలక్ష్మి,** భర్త : శ్రీ తులా మహేష్, డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341.
డిమాండ్ నోటీసు తేది: 04-04-2023 **బకాయి మొత్తం: తేది.02-04-2023** నాటికి **రూ.2,22,45,826/- + తేది.03-04-2023** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

2. **ఋణగ్రహీత: మెస్సర్స్ లక్ష్మీ సిద్ధి వినాయక ఇండస్ట్రీస్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.6-167/ఎ, ఎస్.నెం.179/2ఎ, బ్లాక్ నెం.8, రాజానగరం రోడ్డు, వేములపల్లి గ్రామం, ద్వారపూడి, తూర్పుగోదావరి జిల్లా - 533341. **మేనేజింగ్ పార్ట్నర్ : శ్రీ తులా మహేష్,** తండ్రి : శ్రీ తులా శేషారావు, డి.నెం.5-280, మార్కెట్ కమిటీ ప్రక్కన, గోదావరి ఎడిబుల్ ఆయిల్స్ లి., ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, తుంగపాడు రోడ్డు, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **వేరొక చిరునామా :** డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **పార్ట్నర్స్ & హామీదారులు: 1. శ్రీ తులా శేషారావు,** తండ్రి : లేటు టి. రామన్న, డి.నెం.5-280, మార్కెట్ కమిటీ ప్రక్కన, గోదావరి ఎడిబుల్ ఆయిల్స్ లి., ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, తుంగపాడు రోడ్డు, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **వేరొక చిరునామా :** డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **2. శ్రీమతి తులా ముత్యాల లక్ష్మి,** భర్త : శ్రీ టి. శేషారావు, డి.నెం.5-280, మార్కెట్ కమిటీ ప్రక్కన, గోదావరి ఎడిబుల్ ఆయిల్స్ లి., ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, తుంగపాడు రోడ్డు, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **వేరొక చిరునామా :** డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **3. శ్రీమతి తులా షస్మిత రామలక్ష్మి,** భర్త : శ్రీ తులా మహేష్, డి.నెం.5-280, మార్కెట్ కమిటీ ప్రక్కన, గోదావరి ఎడిబుల్ ఆయిల్స్ లి., ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, తుంగపాడు రోడ్డు, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **వేరొక చిరునామా :** డి.నెం.8-24, బొంతువారి వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341.
డిమాండ్ నోటీసు తేది: 04-04-2023 **బకాయి మొత్తం: తేది.02-04-2023** నాటికి **రూ.2,03,53,408/- + తేది.03-04-2023** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

ఆస్తి నెం.1: (ఆస్తి ఐడి : SBIN0SASI01) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.15/2009, తేది.06.01.2009, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.16/2009, తేది.06.01.2009, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.17/2009, తేది.06.01.2009 ప్రకారం **మెస్సర్స్ శశివర్ధిని ఇండస్ట్రీస్ పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్ - రిజిస్ట్రార్, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, వేములపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.153/1 లోని ఎ.18.75 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని పడమర వైపు మధ్య విస్తీర్ణంలో ఎ.1.00 సెంట్లకు సమానమైన 4840 చ॥గజాల విస్తీర్ణంలో పాత డి.నెం.5-380తో గల ఏసిసి షెడ్ యావత్తు ఆస్తి.**హద్దులు: తూర్పు :** మార్కెట్ యార్డు, **దక్షిణం :** మార్కెట్ యార్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** మార్కెట్ యార్డు.

రిజర్వు ధర : రూ.2,44,00,000/- ధరావత్తు : రూ.24,40,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.2: (ఆస్తి ఐడి : SBIN0SASI02) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3232/1984, తేది.26.11.1984 ప్రకారం **శ్రీ తులా శేషారావు, తండ్రి : లేటు టి. రామన్న గారి పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్ - రిజిస్ట్రార్, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, ద్వారపూడి గ్రామం, బంట్రోతు వారి వీధి, 7వ బ్లాక్, డి.నెం.8-21, ఎస్.నెం.10/1 లోని 2 ఐటమ్‌లు (469 చ॥గజాలు + 55 చ॥గజాలు) గా విభజించబడిన 524 చ॥గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం అందు అన్ని ఈజిమెంటరీ హక్కులతో గల ఆర్‌సిసి క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన భవనం (ప్లింత్ ఏరియా 1928 చ॥అ) యావత్తు ఆస్తి. **ఐటమ్ నెం.1 - 469 చ॥గజాలకు హద్దులు : తూర్పు:** శ్రవణం వీరస్వామి గారి స్థలం - 39.00 అ॥లు, **దక్షిణం :** కత్తుల నారాయణమూర్తి గారి స్థలం కొంతమేర మరియు కుర్రా వారి మిగిలిన స్థల విస్తీర్ణం కొంతమేర - 87.06 అ॥లు, **పడమర :** శ్రవణం చిన వీరస్వామి గారి స్థలం - 53.00 అ॥లు, **ఉత్తరం :** శ్రవణం చిన వీరస్వామి గారి స్థలం కొంతమేర మరియు కత్తుల గోపాలరావు గారి స్థలం కొంతమేర - 96.00 అ॥లు., **ఐటమ్ నెం.2 - 55 చ॥గజాలకు హద్దులు : తూర్పు:** శ్రవణం వీరస్వామి గారి స్థలం - 21.00 అ॥లు, **దక్షిణం :** కుర్రా సూరయ్య గారి స్థలం - 22.06 అ॥లు, **పడమర:** కుర్రా వారి ఫ్యామిలీ యొక్క స్థలం - 21.00 అ॥లు, **ఉత్తరం :** పైన 1వ ప్లాట్ - 25.00 అ॥లు.,

రిజర్వు ధర : రూ.67,50,000/- ధరావత్తు : రూ.6,75,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.3: (ఆస్తి ఐడి : SBIN0SASI03) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2727/1991, తేది.18.12.1991 ప్రకారం **శ్రీ తులా శేషారావు, తండ్రి : లేటు టి. రామన్న గారి పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్ - రిజిస్ట్రార్, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, వేములపల్లి గ్రామం, 8వ బ్లాక్, సమీప డి.నెం.8-1/10, ఎస్.నెం.10/1 లోని 180 చ॥గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** కత్తుల గోపాలరావు గారి ఇల్లు - 11.1/2 గ॥లు, **దక్షిణం:** ఉమ్మడి నడక దారి - 14.1/2 గ॥లు, **పడమర :** శ్రవణం సత్యవతి గారికి చెందిన స్థలం - 12.1/2 గ॥లు, **ఉత్తరం :** ఐవ్వా అప్పారావు & ఇతరులకు చెందిన స్థలం - 15.1/2 గ॥లు.,

రిజర్వు ధర : రూ.11,00,000/- ధరావత్తు : రూ.1,10,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.4: (ఆస్తి ఐడి : SBIN0SASI04) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.806/1999, తేది.12.07.1999 ప్రకారం **శ్రీ తులా శేషారావు, తండ్రి : లేటు టి. రామన్న గారి పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్ - రిజిస్ట్రార్, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, వేములపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.179/2ఎ లోని ఎ.29.57 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.90 సెంట్లు లేదా 4356 చ॥గజాల విస్తీర్ణంలో డి.నెం.6-167/1తో గల ఏసిసి రూఫ్ షెడ్ (ప్లింత్ ఏరియా 2387 చ॥అ॥లు) యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** చెరువు గట్టు, **దక్షిణం :** రేలంగి వెంకట రమణ మరియు ఇతరుల భూమి, **పడమర :** సాయిరామ్ ప్యాకింగ్ ప్రొడక్ట్స్ కంపెనీ యొక్క భూమి, **ఉత్తరం :** ఇదే సర్వే నెంబర్‌లో గల తాడి నాగమణి మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర : రూ.1,10,00,000/- ధరావత్తు : రూ.11,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.5: (ఆస్తి ఐడి : SBIN0SLSV01) రిజిష్టర్డు రెటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.1144/2013, తేది.04.05.2013 (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.926/2013, తేది.30.03.2013) ప్రకారం **మెస్సర్స్ శ్రీ లక్ష్మీ సిద్ధి వినాయక ఇండస్ట్రీస్ పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి సబ్ - రిజిస్ట్రార్, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, వేములపల్లి గ్రామం, తులా శేషారావు ఇండస్ట్రీస్ షెడ్ ప్రక్కన, 6వ బ్లాక్, డి.నెం.6-167, ఆర్.ఎస్.నెం.179/2ఎ లోని ఎ.80.00 సెంట్లు లేదా 3872 చ॥గజాల విస్తీర్ణం పడమర భాగం యొక్క ఉత్తరం వైపున మొత్తం ఎ.29.57 సెంట్ల విస్తీర్ణంలో గల ఫ్యాక్టరీ భూమి & భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** తులా శేషారావు గారికి చెందిన షెడ్, **దక్షిణం :** 26 లింకుల వెడల్పు గల ఉమ్మడి దారి, **పడమర :** ఎస్.బి.ఎస్.ఆర్ యొక్క గోడౌన్స్, **ఉత్తరం :** తాడి భుజంగరెడ్డి గారి భూమి.

రిజర్వు ధర : రూ.1,67,00,000/- ధరావత్తు : రూ.16,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 15-03-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

3) **ఋణగ్రహీతలు, పార్ట్నర్స్ & హామీదారులు : మెస్సర్స్ కోడూరి ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.81-21-9/11, పృథ్వీ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.403 & 503, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా., **వేరొక చిరునామా :** డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ కోడూరి రంగారావు,** తండ్రి : శ్రీ కె. సుబ్బన్న, డి.నెం.81-21-9/11, పృథ్వీ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.403 & 503, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా., **వేరొక చిరునామా :** డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103.**పార్ట్నర్స్: 1. శ్రీ కోడూరి సత్య వెంకట కృష్ణ రవి ప్రసాద్,** తండ్రి: శ్రీ కె.రంగారావు, **2. శ్రీ కోడూరి వీర వెంకట రామకృష్ణ మోహనరావు,** తండ్రి: శ్రీ కె.రంగారావు, **3. శ్రీమతి కోడూరి కళ్యాణి,** భర్త : శ్రీ కోడూరి సత్య వెంకట కృష్ణ రవి ప్రసాద్, **వీరందరి నివాసం :** డి.నెం.81-21-9/11, పృథ్వీ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.403 & 503, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా., **వేరొక చిరునామా :** డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **హామీదారులు : 1) శ్రీ కోడూరి రంగారావు,** తండ్రి : శ్రీ కోడూరి సుబ్బన్న, డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **2) శ్రీ కోడూరి సత్య వెంకట కృష్ణ రవి ప్రసాద్,** తండ్రి: శ్రీ కోడూరి రంగారావు, డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **3) శ్రీ కోడూరి వీర వెంకట రామకృష్ణ మోహనరావు,** తండ్రి: శ్రీ కోడూరి రంగారావు, డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **వేరొక చిరునామా : శ్రీ కోడూరి వీర వెంకట రామకృష్ణ మోహనరావు,** తండ్రి: శ్రీ కోడూరి రంగారావు, డి.నెం.81-39-7/1, 2వ ఫ్లోర్, శ్రీ నిలయం, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103. **4) శ్రీమతి కోడూరి కళ్యాణి,** భర్త : శ్రీ కోడూరి సత్య వెంకట కృష్ణ రవి ప్రసాద్, డి.నెం.81-10-3/6, విశిష్ట అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.202, ఐఎమ్ఎ హాల్ దగ్గర, వెంకటేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా - 533103.
డిమాండ్ నోటీసు తేది: 31-10-2022 **బకాయి మొత్తం : తేది.29-10-2022** నాటికి **రూ.4,17,20,611/- +** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి చెల్లించిన మొత్తం తీసివేయబడును).

స్థిరాస్తుల వివరములు : (PROPERTY ID: SBIN00KE01)

రిజిష్టరు సేల్ డాక్యుమెంట్ నెం.446/2012, తేది.16.02.2012 ప్రకారం **శ్రీ కోడూరి సత్య వెంకట కృష్ణ రవి ప్రసాద్ గారి పేరున గల ఆస్తి:** తూర్పు గోదావరి జిల్లా, జగ్గంపేట సబ్ రిజిస్ట్రీ, జగ్గంపేట మండలం, రామవరం గ్రామ పంచాయితీ, రామవరం గ్రామం, ఆర్.ఎస్.నెం.49/1 లోని మొత్తం ఎ.12.08 సెంట్లు విస్తీర్ణం గల జిరాయితీ పల్లం భూమిలో ఎ.1.80 సెంట్ల విస్తీర్ణంలో డి.నెం.4-194తో గల శ్రీ వెంకటరామ రైస్ మిల్ కంపెనీ పూర్తిగా తీసివేసిన తరువాత ప్రస్తుతమున్న ఎ.1.80 సెంట్లు లేదా 8712 చ॥గ॥లు లేదా 7284.10 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** విశాఖ డెయిరీకు చెందిన ఆస్తి, **దక్షిణం :** చక్రపల్లి వీర వెంకట సూర్య సత్యనారాయణ మూర్తి మరియు ఇతరులకు చెందిన స్థలం కొంతమేర మరియు ఎస్.హెచ్.5 రోడ్డు విస్తీర్ణం కొంతమేర, **పడమర :** కె.ఎస్.ఎస్.వి.వి.డి. నరసింహారావు గారికి చెందిన భూమి, **ఉత్తరం :** తోట లక్ష్మీ కాంతమ్మ గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.3,17,70,000/- ధరావత్తు : రూ.31,77,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 15-03-2024 సమయం : ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:26-02-2024 నుండి 14-03-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, బిడ్డింగ్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక -1 : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెటును బ్యాంకు వారికి సమర్పించవలెను (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తి మాత్రమే వర్తించును).

తేది: 23-02-2024 ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ **Inter Bi.P.C. Pass!** Join BPT (Doctor) & B.Sc MLT Courses in Prathipadu, Kakinada Dist., Dr. YSRUHS & APSAHP Council. Recognised. ✆ : 73864 86669, 80741 36818 [R-253]

■ **అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG** /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835. [HA-1267]

■ **టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో** ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2395]

Real Estate

REAL ESTATE

■ కాకినాడ, భానుగుడి 80 అ॥లు మిలటరీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్ సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు కొండయ్యపాలెం ఫ్లై ఓవర్ 4 రోడ్ల జంక్షన్‌లో కలవు. PA స్వామి ✆ : 98481 07949 [R-186]

HOUSE FOR SALE

■ రాజమండ్రి, లాలాచెరువు, సైక్లోన్ కాలనీలో 100 చ॥గజాలలో 2 అంతస్తుల బిల్డింగ్ నార్త్‌ఫేసింగ్ అన్ని సదుపాయములతో అమ్మకమునకు కలదు. ✆ 90002 61124. [B-1239185]

LAND FOR SALE

■ **14AC Sandal Coconut Garden** Near RJY Airport Nandrada 2) 7AC Mango garden Near Bhimvaram Sivadevuni Chikkala 3) 10 AC Near Kaza toll plaza Guntur. Ph: 9502724444 [H-788426]

■ **BHUPAYYA AGRAHARAM 44 Cents Plot For Sale Suitable: Luxurious Apts. OutRate & Direct Parties Only Ph: 7337226777.** [HA-1272]

FLAT FOR SALE

■ రాజమండ్రి హుంకుంపేట చైతన్య నగర్‌లో మసీదు దగ్గర వెస్ట్ ఫేసింగ్‌గల న్యూ 3 BHK Flats గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ఫోన్: 98660 14747 [V-2396]

PLOT FOR SALE

■ RJY ఆటోనగర్ ఎంట్రన్స్ రోడ్డుకి 3వ బిట్టు హైవేకి 3వ బిట్టు విజయనగర్ కాలనీ N/F 234 చ॥గ॥ 33 అ॥ రోడ్డు చ॥గ॥ 15 వేలు తక్షణం రెసి & కమర్షియల్ నిర్మాణమునకు క్లియర్ సేల్‌డీడ్ ✆ : 98483 25686 [R-352]

■ రాజమండ్రి - కోలమూరు, ఉదయ్‌నగర్ లేఅవుట్‌లో 300 చ॥గ॥ S/W/F, E/F గల Plots అమ్మకమునకు కలదు. Cont: ✆ : 93979 00402 [R-1184327]

■ రాజమండ్రి దివాన్ చెర్వు దగ్గర BVC కాలేజ్ ప్రక్కన సువర్ణ భూమి లే అవుట్‌లో అన్ని సౌకర్యములతో సైట్లు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ : 94945 52267 & 94413 95925 [R-334]

■ పుణ్యక్షేత్రం నుంచి సంపత్‌నగర్ వెళ్ళే దారిలో ఇస్కాన్ మందిరం ప్రక్కన 470 గజాలు DTCP అప్రూవ్డ్ సౌత్ ఫేసింగ్ (మంచి కొలతల గల) స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్: 93916 64047 [V-2370]

■ Kakinada lo Near vs Lakshmi College Soujanya nagar, Lp no 12/2003, Plot no.9 South, East Courner 168 sqy. For Sale Cont: 7416735832 [C-1242740]

TO-LET

■ కాకినాడ జవహర్‌వీధిలో గరల్స్ హైస్కూల్ ఎదురుగా, గోద్రెజ్ షోరూమ్ పైన శ్రీకృష్ణ కాంప్లెక్స్‌లో ఫస్ట్‌ఫ్లోర్ 8175 Sft., అద్దెకు ఇవ్వబడును. ✆ : 98482 94047, 98482 02556 [R-240]

BUILDING FOR SALE

■ కాకినాడ APSP దగ్గరలో 155 చ॥గ॥ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న S/F బిల్డింగ్ కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. 7337551001, 9951133859 [C-1242725]



Services

BUSINESS OFFER



■ ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం. ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1438]

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. [HA-899]

Wanted

■ **RJYలో** ఆఫీస్ & ఇంటిపనికి హిందూ స్త్రీ కావలెను. భోజనం + వసతితో రూ॥ 8 వేలు జీతం. ఫీల్డ్ వర్క్‌కు అదనంగా 2 వేలు+ పెట్రోల్ ఏర్పాటు. వ్రాయడం వస్తే చాలు. 93900 60136 [R-351]

■ **శ్రీనివాసా ఆటోమొబైల్** కాకినాడ బజాజ్ ఆటో వర్క్‌షాపులో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, మెకానిక్స్ కావలెను. సూపర్‌వైజర్లకు కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. సంప్ర 99893 24111 [R-182]

■ **అమలాపురంలో రియల్ ఎస్టేట్** ఆఫీస్‌లో పని చేయుటకు గర్ల్స్ కావలెను. అ: 10/ఇంటర్, వ: 25 సం.లోపు వారు సంప్ర: 7981951990, 8125462530 [HA-13061]

■ **పిఠాపురం/కాకినాడ/రాజమండ్రిలో** సిమెంట్ రోడ్లతో ఉన్న వెంచర్‌లో ప్లాట్స్ సేల్ చేయుటకు అనుభవం కలిగిన రియల్ ఎస్టేట్ వారు కావలెను. వెంటనే కాల్ చేయండి 92991 08109 [R-6455]

■ **కాకినాడ, సర్పవరం జంక్షన్** దగ్గర ఫుడ్ సెంటర్ నందు వంట మాస్టర్స్ వెజ్ & నాన్ వెజ్, హెల్పర్స్, గుమస్తాలు, జ్యూస్ & చెరుకు రసం చేయుటకు జంట్స్, ఆటోడ్రైవర్ కావలెను. సంప్ర॥ 99493 43008 [R-248]

■ **అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ** Age: 25 years - 45 yrs ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం + ESIC + PF కలవు. ✆ 91000 28528 [G-1436]

■ కాకినాడలో డాక్టర్ గారి వద్ద డ్రైవర్ కమ్ పి.ఎగా పనిచేయుటకు వ్యక్తి కావలెను. అర్హత: డిగ్రీ చదివి, ఇంగ్లీష్‌లో చక్కగా చదవడం, రాయడం రావాలి. పెళ్లి కాని వారు కాకినాడలో నివాసం ఉంటున్న వారు మాత్రమే కావలెను. ✆ 8686 128 941 [R-1151705]

■ **గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని** చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం + జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ **KTR Food Products** కంపెనీ Outlet కొరకు Tally అనుభవం ఉన్న Billing Operator మరియు Sales Man Cum Driver కావలెను. Address : SVG Market, Rajahmundry. Walk-in-Interviews on Monday 10AM to 5PM. Cont : 81250 39864, 99483 58487 [R-6458]

■ **త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9160900024 / 9640400073 [HA-1254]

■ **సత్యం హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు** Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును, HYD. ఫోన్: 8019117633, 6302532832. [HA-1245]

■ **ASM/DM/TL/Cashier/Sales Man Job Openings in a Retail Store at Centro Rajahmundry, Danavaipet. Ph: 8686683088, 7993527535** [H-787943]

■ **కష్టలైఫ్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి** స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 7993583999. [HA-1261]

■ **హైదరాబాదులో** మా ఇంట్లోనే ఉండి వంట పని చేయుటకు 35 సం॥లు నుండి 50 వయస్సు గల ఏ బాదర బందీ లేని స్త్రీ కావలెను. ✆ : 90638 51568, 88865 50044 [R-250]

■ **బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1)** శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ **హైదరాబాదులో** మా ఇంట్లోనే ఉండి 4 సం॥ల పాప పనులు చేయుటకు 20 నుండి 45 సం॥లు గల ఏ బాదర బందీలేని స్త్రీ కావలెను. నెల, నెలా పెన్షన్ కలవారు సంప్రదించవద్దు. ✆ : 86395 44676, 90638 51568 [R-232]

■ **పైడా కాలేజీ పటవలలో పనిచేయుటకు Tele-Callers, Computer Operators, Warden (M), Security Supervisors / Guards** కావలెను. జీతం: **10k - 15k.** ఫోన్: 7382456539, 9494519233. [HA-09352]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలదు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9502615217. [M-1233800]

■ **Wanted Male Office Assistants Qualification: Tenth, Age Limit: 30 to 40 years, Salary: 10,000/- and Female Tele callers. Salary : 10,000/-, Location: Rajahmundry. Contact: 9248733370** [G-5089]

■ **కాకినాడ డోర్స్ కంపెని నందు పని చే**యుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ **(M)** కావలెను. టూ వీలర్ తప్పనిసరి. ✆ **88826 49999, 88826 56789** [B-595]

■ **ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పనిచే**యుటకు కాకినాడ, పెద్దాపురం, రాజమండ్రి, అమలాపురం ఏరియాలో సూపర్‌వైజర్స్, గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. PF+ESI కలదు. 94937 85599, 79933 21799, 88440 74382 [R-2090]

■ **కస్టమర్ కేర్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ కావలెను.** B.Tech వారికి ప్రాధాన్యత. జీతం : రూ.15,000 నుండి రూ.20,000 వరకు. **Cont** : శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ : **94909 98888.** [R-180]

JOBS

■ ఉద్యోగాన్వేషకులకు గొప్ప అవకాశం. మీ ఊరులోనే ఉంటూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో తాత్కాలికంగా పనిచేస్తూ ఆ సంస్థలోనే శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం పొందాలనుకుంటున్నారా? ఆసక్తి ఉన్నవారు మీ వివరాలను sivaram4448@gmail.comకు మెయిల్ చేయగలరు. Edu. Qua:10th ఆపైన. వ: 18 సం॥ పైన, ఎటువంటి రుసుము లేదు [R-6456]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఫ్యామిలీ
రాజమహేంద్రవరం
ఆదివారం ॥ 25-2-2024







వైరల్

సన్నాఫ్ విరాట్ కోహ్లీ

అనుష్క శర్మ ఈ నెల 15న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అబ్బాయికి 'అకాయ్' అని పేరు పెట్టినట్లు తెలియజేశాడు విరాట్ కోహ్లీ. అయితే 'అకాయ్' ఫొటోను ఎక్కడా షేర్ చేయలేదు. దీంతో 'అకాయ్' రూపాన్ని రకరకాలుగా ఊహించుకుంటూ అభిమానులు ఏఐ జెనరేటెడ్ ఫొటోలను క్రియేట్ చేశారు. అకాయ్‌ను విరాట్ ఎత్తుకున్నట్లు, విరాట్–అనుష్కలు అకాయ్‌తో ఆడుకుంటున్నట్లు... ఇలా రకరకాలుగా క్రియేట్ చేశారు.

'అకాయ్ ఫొటో షేర్ చేయకుండా విరాట్ కోహ్లీ మంచి పని చేశాడు. చేసి ఉంటే ఇంత అద్భుతమైన చిత్రాలను చూసి ఉండేవాళ్లం కాదు' అంటూ నెటిజనులు ప్రశంసల జల్లు కురిపించారు.

ప్రశంసల వర్షం ఒక కోణం అయితే... సాంకేతిక ఆసక్తి మరో కోణం. 'మీరు ఉపయోగించిన ఏఐ టూల్స్ గురించి వివరంగా తెలుసుకోవాలని ఉంది' అంటూ చాలామంది కామెంట్స్ పెడుతున్నారు.

కరచరణో రసి మణిగణ భూషణ... లుక్... ఐ వాజ్ గోనా గో

శాస్త్రీయ నృత్య వేషధారణ అనగానే శాస్త్రీయ నృత్యమే కళ్ల ముందు కదలాడుతుంది. అలా కాకుండా ర్యాప్ వినిపిస్తే ఎలా ఉంటుంది అని చెప్పడానికి ఈ వీడియో ఉదాహరణ. నటి అదా శర్మ క్లాసికల్ డ్యాన్సర్ వేషంలో అమెరికన్ ర్యాపర్ ఎమినెమ్ ఐకానిక్ ర్యాప్ 'ర్యాప్ గాడ్' ట్రాక్‌తో 'వావ్' అనిపించింది.



ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ రీల్ వైరల్‌గా మారింది. శర్మను ప్రశంసలతో ముంచెత్తిన వారిలో హీరో అయుష్మాన్ ఖురాన, నటి ఊర్వశీ రౌటేల, ఇండియన్ ర్యాపర్ రఫ్తార్‌లాంటి సెలబ్రిటీ కూడా ఉన్నారు.

యూట్యూబ్ ద్వారా 2013లో విడుదలైన 'ర్యాప్ గాడ్' సాంగ్ సూపర్ హిట్ కావడమే కాదు 'మోస్ట్ వర్డ్స్' విశేషంతో 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్' లోకి ఎంటర్ అయింది. ఎన్నో అవార్డ్‌లు గెలుచుకుంది.

'లుక్, ఐ వాజ్ గోనా గో ఈజీ ఆన్ యూ నాట్ టు హర్ట్ యువర్ ఫీలింగ్స్
బట్ ఐయామ్ వోన్లీ గోయింగ్ టు గెట్ దిస్ వన్ చాన్స్
సమ్‌థింగ్ రాంగ్, ఐ కెన్ ఫీల్ ఇట్' అని శాస్త్రీయ నృత్య వేషధారణతో కనిపిస్తున్న అదా శర్మ పాడుతుంటే 'వాహ్వా' అనకుండా ఉండలేము.



చదువుకో తమ్ముడా... చదువుకో
చదువుకుంటే కలలు పండే కాలమే నీదవుతది

ఢిల్లీలోని కమలానగర్ మార్కెట్‌కు దగ్గరలో ఉన్న ఫుట్‌పాత్‌పై కూర్చున్న ఒక పిల్లాడు శ్రద్ధగా చదువుకుంటూనే మరో వైపు హెయిర్ బ్యాండ్‌లను అమ్ముతున్నాడు. ఇది చూసిన హ్యారీ అనే ఫోటోగ్రాఫర్ పిల్లాడితో మాటలు కలిపాడు.

ఆరో క్లాసు చదువుతున్న పవన్ తన కుటుంబానికి సహాయంగా ఉండడం కోసం ఫుట్‌పాత్‌పై హెయిర్ బ్యాండ్‌లు అమ్ముతుంటాడు. అలా అని చదువును ఎక్కడా నిర్లక్ష్యం చేయడు. ఏ రోజు పాఠాలు ఆ రోజు శ్రద్ధగా చదువుకుంటాడు. తన కుటుంబ స్థితిగతులను హ్యారీకి చెప్పాడు పవన్.

ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో తక్కువ టైమ్‌లోనే పది మిలియన్‌లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోయింది. పవన్ కుటుంబానికి అండగా నిలబడడానికి చాలా మంది ముందుకు రావడం మరో విశేషం.

'జుట్టున్నమ్మ ఏ కొప్పు వేసినా అందమే' అన్నారు గానీ 'టాలెంట్ ఉన్న వ్యక్తి కత్తెర ఉపయోగించకుండా హెయిర్ కట్ చేసినా జుట్టుకు అందమే' అని ఎవరూ అనలేదు. విషయంలోకి వస్తే... తమిళనాడులో ఒక బార్బర్ తన కస్టమర్‌కు హెయిర్ కటింగ్ చేయడానికి కత్తెర ముట్టుకోకుండా 'మంట'ను ఉపయోగించాడు. క్లయింట్

మంటతో హెయిర్ కట్ చేస్తాడు... మండిపడకండి సార్!



జుట్టు కత్తిరించడానికి, స్టైల్ చేయడానికి 'ఫైర్ టార్చ్'ను ఉపయోగించి రకరకాల విన్యాసాలు చేశాడు. 'ఎక్స్'లో ప్రత్యక్షమైన ఈ వీడియో క్లిప్ ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తోంది.

ఇక ఈ వీడియోకు వచ్చిన స్పందన విషయానికి వస్తే... బార్బర్ నైపుణ్యం, ధైర్యాన్ని చాలామంది అభినందించగా కొద్దిమంది మాత్రం 'నీ దుంపతెగ ఇదేమీ దుస్సాహసం' అన్నట్టుగా కామెంట్లు పెట్టారు. 'నెత్తి మీద ఇంత దగ్గరగా మంటను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు...' అంటూ చెప్పుకొచ్చారు కొందరు.

క్లయింట్‌కు ఎర్ర వస్త్రం చుట్టి మరీ ప్రయోగంలోకి దిగాడు బార్బర్. రెడ్ క్లాత్ చుట్టడం అనేది యాదృచ్ఛికంగా జరిగిందా లేక 'ఇది ప్రమాదం సుమీ' అని చెప్పకనే చెప్పాలనుకున్నాడో తెలియదు.

కశ్మీర్‌కు చెందిన పారా క్రికెటర్ అమిర్ హుసేన్ జీవితం వెలిగింది. రెండు చేతులూ లేకపోయినా మెడతో బ్యాట్ పట్టి ఆడే అమిర్ తనను ఇన్‌స్పైయిర్ చేసిన క్రికెట్ దేవుడు సచిన్‌ని జీవితంలో కలుస్తాననుకోలేదు. కలిశాడు. అంతేనా? సచిన్ నుంచి ఊహించని బహుమతి అందుకున్నాడు. ఈ వివరం ఏమిటంటే...

క్రికెట్ దేవుడే దిగి వస్తే...





సచిన్ టెండూల్కర్ తన భార్య అంజలి, కుమార్తె సారాతో కశ్మీర్ పర్యటనలో ఉన్నాడు. ఇది అతని తొలి కశ్మీర్ పర్యటన అని భోగట్టా. అక్కడి 'చార్సో' అనే ఊళ్లో ఉండే బ్యాట్ల తయారీ కేంద్రాన్ని సచిన్ సందర్శించాడు. అంతే కాదు... అక్కడి 'బిజ్‌బెహరా' ప్రాంతానికి చెందిన పారా క్రికెటర్ అమిర్ హుసేన్‌ను తన హోటల్‌కు పిలిపించుకుని ప్రత్యేకంగా కలిశాడు. అమిర్ హుసేన్ ప్రస్తుతం కశ్మీర్ పారా క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఉన్నాడు. పుట్టుకతో చేతులు లేని అమిర్ తన జీవితంలో పేర్కొన్న నిరాశను సచిన్‌ను చూసి ఇన్‌స్పైయిర్ అయి క్రికెటర్ కావడంతో పోగొట్టుకున్నాడు. బ్యాట్‌ను మెడ, భుజాల మధ్య పట్టి అతను క్రికెట్ ఆడతాడు. ఈ స్ఫూర్తిమంతమైన గాథను విన్న సచిన్ తన పర్యటన సందర్భంగా అమిర్ హుసేన్‌ను కలిశాడు. 'నిన్ను కలవడం సంతోషం' అని 'ఎక్స్'లో తానే పోస్ట్ పెట్టాడు. సచిన్‌ని చూడగానే ఇలాంటిది తన జీవితంలో జరిగిందా అన్నట్టుగా భావోద్వేగంతో కదిలిపోయాడు అమిర్. 'ఇలాగే నువ్వు మమ్మల్ని ఇన్‌స్పైయిర్ చేయి' అని అమిర్‌తో సచిన్ చెప్పాడు. అంతేనా? తను సంతకం చేసిన బ్యాట్ ఇచ్చి అమిర్‌ని తబ్బిబ్బు చేశాడు.

సర్వర్ డ్రోన్ సుందరం

కాఫీ హోటల్ ఏదైనా సర్వర్ గారు సుందరమే అయి ఉంటాడని గతంలో అనుకునేవారు. ఎందుకంటే టిఫిన్ హోటల్స్ తమిళులే నడిపేవారు కాబట్టి. ఇప్పుడు సర్వర్ గారి అడ్రస్ గల్లంతయ్యేలా ఉంది. మనుషులకు జీతాలు ఇవ్వడం కంటే ఒక డ్రోన్‌తో మేనేజ్ చేయొచ్చని కోల్‌కతా రెస్టరెంట్ డిసైడ్ అయ్యింది.



వాన కోసం ఆకాశం వైపు చూడొచ్చుగాని కాఫీ కోసం కూడా చూడొచ్చా? చూడొచ్చు. ఆకాశం నుంచి కాఫీ ఎగిరొచ్చి చేతికి అందుతుంది. ఇది కోల్‌కతా సాల్ట్‌లేక్ సిటీ ఏరియాలోని 'కోల్‌కతా 64' అనే రెస్టరెంట్ వారు తమ కస్టమర్లను ఆకర్షించడానికి వేసిన సాంకేతిక ఎత్తుగడ. ఆకర్షణ. రెస్టరెంట్ లోపల కూచున్న వారికి సర్వర్లు కాఫీ అందించినా బయట తమకు తోచిన చోటులో కూచుని కాఫీని ఆస్వాదించాలంటే డ్రోన్ సుందరం గారే కాఫీని అందిస్తారు. ఈ వీడియో ఇన్‌స్టాలో ప్రత్యక్షం కాగానే 'ఇదేదో బాగానే ఉంది' అని చాలామంది మెచ్చుకుంటున్నారు. అయితే ఈ యంత్రం మనిషిని మాయం చేస్తున్నట్టే. మన దేశంలో మధ్యతరగతి జీవులకు కాఫీ హోటళ్లు, అందులో పని చేసే సర్వర్లు జీవితంలో భాగం. అందుకే సినిమాల్లో, సాహిత్యంలో సర్వర్లు కనపడతారు. కె.బాలచందర్ తీసిన 'సర్వర్ సుందరం'లో నగేశ్ నటించి పేరు గడించాడు. 'శుభలేఖ'లో చిరంజీవి కూడా 'వెయిటర్' అనబడు 'సర్వరే'. ఇటీవలి కాలంలో ఆనంద్ దేవరకొండ నటించిన 'మిడిల్‌క్లాస్ మెలొడీస్' టిఫిన్ సెంటర్ నేపథ్యంలో ఓనర్ కమ్ సర్వర్‌గా హీరో చేసే ఫ్రుగుల్‌ను చూపుతుంది. ఏమైనా ఈ డిజిటల్ ఏజ్‌లో 'మాయమవుతున్నాడమ్మ మనిషి' అనుకోక తప్పదు.

హెల్త్

మంచి జనాదరణ పొందిన దంగల్ సినిమాలో నటించిన సుహానీ భట్నాగర్ అనే నటి ఇటీవల తన 19వ ఏట చాలా చిన్నవయసులోనే డర్మటోమయోసైటిస్ అనే వ్యాధితో చనిపోవడంతో... ఈ జబ్బు పేరు పలువురి నోట వినిపించింది. గతంలో అరుదైనదిగానే పేరున్న ఈ ఆరోగ్య సమస్య.. ఇటీవల కాస్త తరచుగా కనిపిస్తుండటం ఆందోళన గొలిపే అంశం. చాలా తీవ్రమైనదిగా పరిగణించే ఈ సమస్యకు పూర్తిగా నయం చేసే చికిత్స లేకపోయినా దీని లక్షణాలను అదుపులో ఉంచడానికి అవసరమైన చికిత్స తీసుకోకపోతే... ఒక్కోసారి ప్రమాదకరంగా పరిణమించే అవకాశమున్న ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

డర్మటో-మయోసైటిస్ అంటే?



ఇటీవల డర్మటో మయోసైటిస్‌తో మృతి చెందిన దంగల్ ఫేమ్ సుహానీ భట్నాగర్

డర్మటో మయోసైటిస్ అనే ఈ వ్యాధిలో ప్రధానంగా కండరాలు బలహీనమై, చర్మమూ ప్రభావితమవుతుంది. ఆహారాన్ని మింగలేపోవడం, శ్వాస తీసుకోలేకపోవడం, ఊపిరితిత్తులు పీచులా మారిపోయే 'ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్'కి దారితీయడం వంటి అనేక సమస్యలు ఇందులో కనిపిస్తాయి. కండరాలూ, చర్మంతో పాటు పలు కీలకమైన అవయవాలూ, వ్యవస్థలను దెబ్బతీస్తున్నందున దీన్ని కొన్ని వ్యాధుల సమాహారంలా పరిగణించే 'పాలీమయోసైటిస్' వ్యాధుల్లోనిదిగా పేర్కొంటారు. ఇందులోని మిగతా మయోసైటిస్ వ్యాధులు కాస్త మెల్లగా తమ ప్రభావాన్నీ, లక్షణాలను చూపించినప్పటికీ... 'డర్మటో–మయోసైటిస్' లక్షణాలూ చాలా వేగంగా అభివృద్ధి చెందుతూ వ్యక్తమవుతాయి. తగిన చికిత్స అందకపోతే అవి మరింత తీవ్రతరమవుతాయి.

లక్షణాలు...

ఈ వ్యాధిలో కండరాలు చాలా బలహీనంగా అనిపించడంతో పాటు ఒంటి మీద ర్యాష్ రావడం ఒక ప్రధాన లక్షణం. కొందరిలో నీరసమూ... ర్యాష్ ఒకేసారి కనిపిస్తాయి. మరికొందరిలో ఇవి వేర్వేరు సమయాలలో కనిపించవచ్చు. అంటే వారాలూ, నెలలు ఒక్కోసారి ఏళ్ల తర్వాత కూడా వ్యక్తం కావచ్చు. కండరాల బలహీనత ఎంత ఎక్కువగా ఉంటుందంటే... • నిటారుగా కూర్చోలేకపోవడం. • కూర్చున్నవారు కనీసం కుర్చీ / సోఫా నుంచి లేవలేకపోవడం. • మెట్లు ఎక్కలేకపోవడం • పక్కకు ఒరిగిన వాళ్లు మళ్లీ పైకిలేవలేకపోవడం... • ఇదే బలహీనత, నిస్సత్తువ గుండె, ఊపిరితిత్తులకూ ఆవరించడంతో శ్వాసతీసుకోవడం కష్టం కావడం, దగ్గు వంటి లక్షణాలూ కనిపిస్తాయి.
• బలహీనతతో పాటు జ్వరం, బరువు తగ్గడం, కండరాల, కీళ్ల నొప్పులు, ఒంటి మీద ర్యాష్.

కారణాలు...

ఈ వ్యాధి ఎందుకు వస్తుందనే అంశంపై నిర్దిష్టమైన కారణాలు ఇంకా స్పష్టంగా తెలియవు. జన్యుపరమైన సమస్యలోనూ, వాతావరణం కాలుష్యం, సూర్యుడి తీక్షణమైన కాంతిలో ఎక్కువసేపు గడపడం వల్ల వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. పర్యావరణ సమస్యలతో పాటు పొగతాగడం, కొన్ని రకాల ఔషధ దుష్ప్రభావాలూ ఇందుకు కారణం కావచ్చని అంచనా. కొన్ని రకాల వైరల్ సమస్యలతో బాధపడ్డవారిలోనూ డర్మటో–మయోసైటిస్ కనిపించడం చాలా సందర్భాల్లో కనిపించింది.

నిర్ధారణ పరీక్షలు...

• కొన్ని రకాల రక్తపరీక్షలతో డర్మటో–మయోసైటిస్‌ను నిర్ధారణ చేస్తారు. కండరాలు దెబ్బతిన్నాయని సూచించే కొన్ని రకాల మజిల్ ఎంజైమ్‌ల రక్తపరీక్షలతో పాటు, ఆటో యాంటీబాడీస్ (వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీసే సొంత ఇమ్యూన్ కణాల)ను కనుగొనే రక్తపరీక్షలతో దీన్ని నిర్ధారణ చేస్తారు.
• ప్రభావితమైన చర్మం నుంచి ముక్క సేకరించి చేసే 'స్కిన్ బయాప్సీ' కూడా చేస్తారు. దీనివల్ల దేహంలోని ఇన్‌ఫ్లమేషన్‌తో కండరాలు దెబ్బతిన్నాయా లేదా అని పరిశీలించే అవకాశం దొరుకుతుంది. • కొన్ని సందర్భాల్లో ఎమ్మారై, ఛాతీ ఎక్స్–రే పరీక్షలూ నిర్ధారణకు ఉపకరిస్తాయి. • అవసరాన్ని బట్టి ఎలక్ట్రో మయోగ్రఫీ (ఈఎమ్‌జీ) అనే పరీక్షతో కండరాలు–నరాల స్పందన ఎలా ఉందో కూడా తెలుసుకోవాల్సి రావచ్చు.

మేనేజ్‌మెంట్ - చికిత్స...

సొంత వ్యాధినిరోధక వ్యవస్థ దేహానికి ప్రతికూలంగా మారే ఆటో ఇమ్యూన్ డిసీజ్ కావడం వల్ల ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశం లేదు. అయితే లక్షణాలను అదుపు చేస్తూ, వ్యాధి మరింత పెరగకుండా నియంత్రించే మేనేజ్‌మెంట్ పద్ధతులతో డర్మటో–మయోసైటిస్‌పై అదుపు సాధించాలి. ఇందుకు కార్టికో స్టెరాయిడ్స్‌తో పాటు ఫిజియోథెరపీ లాంటి ఫిజికల్ పద్ధతులు ఎంతగానో ఉపకరిస్తాయి.

• **కార్టికో స్టెరాయిడ్స్**: తీవ్రత ఆధారంగా వీటిని, వీటి మోతాదులను కేవలం డాక్టర్లు మాత్రమే సూచించాలి. వారి పర్యవేక్షణలోనే కార్టికో–స్టెరాయిడ్స్ వాడాల్సి ఉంటుంది. అలాగే టాపికల్ స్టెరాయిడ్స్ అని చెప్పే... పైపూత మందులూ వాడాల్సి రావచ్చు.
• **ఫిజియోథెరపీ**: బలహీనపడ్డ కండరాల్లో బలమూ, సత్తువ నింపడానికి, దెబ్బతిన్న కండరాల్లో మునుపటి శక్తి సాధించడానికి ఫిజియోథెరపీ బాగా ఉపయోగపడుతుంది. డర్మటో–మయోసైటిస్‌లో ఫిజియోథెరపీ చాలా కీలకం.
• **ఇమ్యూనో సప్రెసెంట్ ఔషధాలు**: వ్యాధి నిరోధక వ్యవస్థలో తీవ్రంగా మారి దెబ్బతీస్తున్న కణాల తీవ్రతలను అదుపు చేసే మందులైన ఇమ్యూనో సప్రెసెంట్స్‌ను చాలా సునిశితమైన రీతిలో వాడాలి.
• **ఇంట్రావీనస్ ఇమ్యూనోగ్లోబ్యులిన్ (ఐవీఐజీ)**: ఇమ్యూనో సప్రెసెంట్లతో పాటు... మన రక్తంలోని ప్లాస్మాలోనే ఉండే ఈ స్వాభావికమైన పదార్థాలను బయటనుంచి బాధితులకు ఇవ్వడం అనేది మరో ఆధునిక ప్రత్యామ్నాయ చికిత్స ప్రక్రియల్లో ఒకటి.
• **స్పీచ్ థెరపీ**: అన్ని కండరాల్లాగానే గొంతు కండరాలు బలహీనపడి మాట్లాడటం కష్టమైన వారికి స్పీచ్ థెరపీ ద్వారా మాట్లాడటానికి శిక్షణ ఇవ్వాల్సి రావచ్చు. అలాగే మింగడం కష్టమైన వారికీ ఆ దిశగా సహాయం అవసరం పడవచ్చు. • వ్యాధి మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఎండల్లో ఎక్కువగా తిరగకపోవడమూ, బాగా ఎండలో తిరగడం తప్పనిసరి అయితే నిపుణుల సలహా మేరకు ఎస్‌పీఎఫ్ 50కి పైన ఉండేవీ, తగిన సన్–స్క్రీన్ లోషన్స్ వాడటం వంటివీ తప్పనిసరి.

ఈ మేనేజ్‌మెంట్ పద్ధతులూ, డాక్టర్ల నిశిత పర్యవేక్షణలో స్టెరాయిడ్స్‌తో పాటు ఇతర మందులూ తీసుకుంటూ ఉన్నట్లయితే తొలుత లక్షణాలు తగ్గి, పరిస్థితులు చాలావరకు నార్మల్ అవుతాయి. ఆ పైన వ్యాధిని అదుపులో ఉంచుకుంటూ దాదాపుగా సాధారణ జీవితాన్ని జీవించే అవకాశాలు కొంతవరకు బాగానే ఉంటాయి. ప్రత్యేకంగా నివారణ అంటూ లేకపోయినా... ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఉండటం, పొగతాగడం పూర్తిగా మానేయడం చాలా మంచిది. పైగా ఈ వ్యాధి గొంతును, ఊపిరితిత్తులు, గుండెను ప్రభావితం చేసేదైనందున పొగతాగడం మానేయడం మరింత ఎక్కువ అవసరం.



డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్,
సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్

● హైపర్‌ట్రైగ్లిజరైడెమియా

ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించుకోవాల్సిందే!... ఎందుకంటే?

రక్తంలో కొలెస్ట్రాల్ వంటి మరో రకం కొవ్వులే ఈ ట్రైగ్లిజరైడ్స్. రక్తంలో ఈ ట్రైగ్లిజరైడ్స్ మోతాదులు ఉండాల్సిన దానికంటే పెరిగే కండిషన్ 'హైపర్ ట్రైగ్లిజరైడెమియా' అంటారు. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నందున 'హైపర్ ట్రైగ్లిజరైడెమియా' ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అవసరమైతే మందులు వాడుతూ, వాటిని నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.



ట్రైగ్లిజరైడ్స్ అనేవి ఆహారంలో కొవ్వులు ఎక్కువగా తీసుకోవడంతో పాటు... కాలేయంలోంచి కూడా ఉత్పత్తి అవుతాయి. వీటి మోతాదులు పెరగడం ప్రధానంగా గుండెజబ్బుల ముప్పు తెచ్చిపెట్టవచ్చు. అందుకే రక్తపరీక్షల్లో ట్రైగ్లిజరైడ్స్ కొవ్వులు ఎక్కువగా ఉన్నట్లు తేలితే వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.

ముప్పును పెంచే అంశాలివి...

డయాబెటిస్, ప్యాంక్రియాటైటిస్, కిడ్నీ జబ్బులు, హైపోథైరాయిడిజమ్ వంటి సమస్యలు ఉన్నవారిలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం మరింత ముప్పు తెచ్చిపెట్టే అంశంగా మారుతుంది.

లక్షణాలు...

● **జీర్ణవ్యవస్థకు సంబంధించి**: వికారం, కొన్నిసార్లు వాంతులు, కొన్ని సందర్భాల్లో కడుపు మధ్యభాగంలో నొప్పి.
● **శ్వాస వ్యవస్థలో**: అతి కష్టమ్మీద శ్వాస తీసుకోవడం.
● **చర్మం మీద**: పసుపుపచ్చ రంగులో ఉబ్బెత్తుగా కొవ్వు పేరుకున్నట్లుగా కనిపించే ప్యాచ్‌లు (గ్జాంథోమాస్). ఈ ప్యాచ్‌లు చాతీ, వీపు, పిరుదుల మీద కనిపించవచ్చు.
● **కళ్ల దగ్గర**: కనురెప్పల చివర్లలో, కంటికింద ఉబ్బెత్తుగా కనిపించే సంచుల్లాంటివి.
● **నరాలకు సంబంధించి**: గుండెకు ముప్పు తెచ్చే ఈ ట్రైగ్లిజరైడ్స్ కొన్నిసార్లు మతిమరపు, డిప్రెషన్‌లకూ దారితీయవచ్చు.

నిర్ధారణ.. సాధారణ రక్తపరీక్షలో కొవ్వుల మోతాదు తెలుసుకునే లిపిడ్ ఎనాలసిస్. అవసరాన్ని బట్టి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, టీఎస్‌హెచ్ అనే థైరాయిడ్ పరీక్ష, మూత్రపరీక్ష, కాలేయ పరీక్షలూ నిర్వహిస్తారు.

ట్రైగ్లిజరైడ్స్ తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉన్నప్పుడు కొన్ని ఆహార నియమాలు పాటించడం ద్వారా వాటిని తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఇందుకు జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. ● బరువు తగ్గాలి. ఇందుకు ఆహారంలో మార్పులు చేసుకోవాలి. ● పొట్టుతీయని ధాన్యాలు (అంటే... దంపుడు బియ్యం, పొట్టుతీయని రాగులు, గోధుమలు), పొట్టుతీయని పప్పుధాన్యాలు, మొలకెత్తిన గింజలు తీసుకోవాలి. ● కొవ్వులు (శాచ్యురేటెడ్ ఫ్యాట్, కొలెస్ట్రాల్) తక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. తాజా పండ్లు, డ్రైఫ్రూట్స్‌లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల అవి ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించడంలో బాగా ఉపయోగపడతాయి. ● మాంసాహారం తీసుకోవాలనుకునేవారు వారంలో మూడు సార్లు చేపలు తీసుకోవచ్చు. అది కూడా కేవలం ఉడికించి వండినవీ, గ్రిల్డ్ ఫిష్ మాత్రమే తీసుకోవాలి. డీప్ ఫ్రై చేసినవి తీసుకోవడం సరి కాదు. ● కొవ్వుల మోతాదు ఎక్కువగా ఉండే మాంసాహారం (రొయ్యలు, చికెన్ స్కిన్), వేపుళ్లు, నెయ్యి, నేతితో చేసిన స్వీట్స్, బేకరీ ఐటమ్స్‌కు దూరంగా ఉండాలి. ● స్మోకింగ్, ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. ● రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ/వాకింగ్ వంటి వ్యాయామాలు చేయాలి.

మందులు... ట్రైగ్లిజరైడెమియా తీవ్రత ఎక్కువగా ఉన్నవారు డాక్టర్లు సూచించిన మీదట కొన్ని మందులు వాడాల్సి రావచ్చు. దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నవారిలో అరుదుగా కొందరిలో 'ప్లాస్మాఫెరిసిస్' అనే ప్రక్రియ అవసరం పడవచ్చు.



డాక్టర్ ప్రవీణ్ కుమార్ కులకర్ణి,
సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్

మెడి టిప్

వెన్ను / నడుము నొప్పా...?
బైక్ ఎర్గానమిక్స్ లోపాల వల్ల కావచ్చు!

వెన్ను నొప్పి, నడుము నొప్పి కనిపించడానికి అనేక కారణాలున్నప్పటికీ... కొన్నిసార్లు బైక్ మీద కూర్చునే విధానంలో తేడాల వల్ల కూడా నొప్పి రావచ్చు. అప్పుడు డ్రైవింగ్‌పరంగా తప్పిదాలు ఏమైనా ఉన్నాయేమోనని ఒకసారి పరీక్షించుకుని, సరిదిద్దుకోవాల్సిన అంశాలివి...
● బైక్‌పై కూర్చున్నప్పుడు వీపు నిటారుగా ఉండి, వెన్ను ఒంగిపోకుండా జాగ్రత్త పడాలి. అయితే కొన్ని స్పోర్ట్స్ బైక్‌లలో సీట్లు మరీ ఏటవాలుగా ఉండి, కూర్చొనే భంగిమ కూడా వాలుగా ఉండి, బాగా ముందుకు వాలినట్లుగా కూర్చోవాల్సి వస్తుంది. ఇలా రూపొందించిన ఫ్యాషన్ బైక్స్ వల్ల వెన్ను నిటారుగా లేక వెన్ను / నడుము నొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ. ● బైక్‌లపై ప్రయాణం చేసేవారు వీపున బ్యాక్‌ప్యాక్స్ లేదా ల్యాప్‌టాప్ బ్యాగ్స్ పెట్టుకొని వెళ్తుండటం మామూలే. ఈ బ్యాగు బరువు నడుంపైనా భారం పడటం వల్ల కూడా నొప్పి రావచ్చు. అందువల్ల బ్యాగు భారం వీపు మీద పడకుండా, ఆ బరువు సీటు మీద పడేలా, బ్యాగ్ సీట్ మీద ఆనేలా అమర్చుకోవాలి. ● తాము కూడా నిటారుగా, సౌకర్యవంతంగా కూర్చుంటున్నారా లేదా అన్నది చూసుకోవాలి. సిట్టింగ్ పోశ్చర్‌లో లోపాలుంటే సరిదిద్దుకోవాలి.

ఈ జాగ్రత్తల తర్వాత కూడా వెన్ను, నడుము నొప్పి వస్తుంటే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించాలి.